# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



| సంపుటి - 01 | సంచిక - 226 | హైదరాబాద్ | శుక్రవారం | 29- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/- |
|---|---|---|---|---|---|---|


# ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన సీఎం

- తరచూ స్కూళ్లు, హాస్టళ్లను తనిఖీ చేయాలి
- పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు : సీఎం రేవంత్‌రెడ్డి
- ఫుడ్‌పాయిజన్‌పై టాస్క్‌ఫోర్స్



**హైదరాబాద్, నవంబర్ 28 ప్రజాక్షేత్రం:**

విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళ్లు, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటు చేసు కుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు మిగతా 2లో..

# దూకుడు పెంచిన సర్కార్..

- పంచాయతీ ఎన్నికలపై కీలక నిర్ణయం ...




**హైదరాబాద్ నవంబర్ 28(ప్రజాక్షేత్రం):**

పంచాయితీ ఎన్నికల కోసం రేవంత్ ప్రభుత్వం తుది కసరత్తు చేస్తుంది. జనవరి 14న పంచాయితీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఫిబ్రవరి రెండో వారంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. మూడు ఫేజుల్లో పంచాయితీ ఎన్నికలు జరిగనున్నాయి. ఈ మేరకు పంచాయితీ రాజ్ శాఖ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మినిమం ఐదుగురు ఎంపీటీసీలతో ఒక ఎంపీపీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. ముగ్గురు ఎంపీటీసీలతో ఎంపీపీలున్న మండలాల్లో ఎంపీటీసీల సంఖ్యను ఐదుకు పెంచాలని నిర్ణయించింది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఎంపీపీ సవరణ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. వచ్చే పంచాయితీ ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధనను ప్రభుత్వం ఎత్తివేయనుంది. ఆ మేరకు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం బిల్లు పెట్టనుంది.

### కొత్త బీసీ కమిషన్‌ను ఏర్పాటు..

కాగా.. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు కొత్త సంవత్సరంలో జరగనున్నాయి. జనవరిలో ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది. దీనికి అవసరమైన అన్ని రకాల కసరత్తు జరుగుతోంది. రాష్ట్రంలో కుల గణన పూర్తి చేసిన తర్వాతే పంచాయతీలకు మిగతా 2లో...

## ఇథనాల్ కంపెనీకి నా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదు

- మాజీ మంత్రి తలసాని

**హైదరాబాద్, నవంబర్ 28ప్రజాక్షేత్రం:**

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ప్రతిపాదించిన ఇథనాల్ కంపెనీకి, తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తమకు వాటాలున్నాయని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షుడు మిగతా 2లో..



## దివ్యాంగుల త్వరలోనే రూ.6,000 పింఛన్

- దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ భార్తీచేస్తాం
- మహిళా, శిశు, దివ్యాంగుల సం క్షేమ శాఖల మంత్రి సీతక్క

**హైదరాబాద్, నవంబర్ 28ప్రజాక్షేత్రం:**

మహిళా, శిశు, దివ్యాంగుల సం క్షేమ శాఖల మంత్రి సీతక్క తాజాగా పెన్షన్‌కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. దివ్యాంగుల మిగతా 2లో...



## ఎఫ్‌బీఐ ఛార్జిషీట్‌లో నా పేరు ఎక్కడా లేదు

- నాకు లంచం ఆఫర్ చేసినట్టు ఎక్కడైనా ఉందా
- నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- అదానీని చాలాసార్లు కలిశా..
- చంద్రబాబు నాకు సన్మానం చేయాలి
- రాష్ట్రంలో అదానీకి చాలా ప్రాజెక్ట్‌లు ఉన్నాయి
- అదానీతో భేటీకి, విద్యుత్ ఒప్పందాలకు సంబంధం లేదు
- తప్పుడు ఆరోపణలపై పరువు నష్టం దావా వేస్తా
- నా పరువు ప్రతిష్ఠలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు
- తప్పుడు ప్రచారం చేసిన వారికి లీగల్ నోటీసులు ఇస్తాం
- అమెరికాలో పెట్టిన కేసు గురించి నాకు తెలియదు
- బైడెన్ పేరు ఉంటే ఆయనను అడుగుతారా?
- అదానీ వ్యవహారంపై వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వివరణ



**అమరావతి, నవంబర్ 28ప్రజాక్షేత్రం:**


ఆంధ్రా రాజకీయాల్ని కుదిపేస్తున్న అదానీ వ్యవహారంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తొలిసారి స్పందించారు. మిగతా 2లో...

## మేనిఫెస్టోలో ప్రగల్భాలు పలికి.. అమలుల్లో మాత్రం శూన్యం

- సక్కగా నడిచే సూళ్లన్నీ రేవంత్ పాలనలో అయోమయం
- విద్యార్థులకు పురుగులన్నం పెడుతున్న కాంగ్రెస్ సర్కార్ : హరీశ్‌రావు




## వయనాడ్ ఎంపీగా ప్రియాంకగాంధీ ప్రమాణస్వీకారం




**ముంబై, నవంబర్ 28ప్రజాక్షేత్రం:**

కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వయనాడ్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ప్రియాంక తన తల్లి, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ, సోదరుడు, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి పార్లమెంట్‌కు చేరుకున్నారు. లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణం చేయించారు. పోడియం వద్దకు వెళ్లిన మిగతా 2లో...

## ప్రధాని మోడీ హత్యకు ప్లాన్ అంటూ ఫోన్ కాల్

- అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం





## ఈ నగరానికి ఏమైంది?

- మొన్న జెర్రీ, నిన్న సిగరెట్, నేడు బొద్దింక..
- బిర్యానీలో ప్రత్యక్షం!

**హైదరాబాద్ నవంబర్ 28 (ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ బిర్యానీ అంటే వరల్డ్ ఫేమస్.. అలాంటిది బిర్యానీ హెూటళ్లలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. నగరంలోని పలు హెూటళ్లలో బిర్యానీ ఆర్డర్ ఇస్తే జెర్రీ, కప్ప, టొబాకో కవర్, మిగతా 2లో..



## కమలం, కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నాయ్

- అరాచకాలపై బీజేపీ నోరు విప్పడం లేదు : కేటీఆర్



ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
శుక్రవారం 29 నవంబర్ 2024

# పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి భోజనం చేసిన కేటీఆర్, హరీశ్ రావు

- ఎదురెదురుగా కూర్చొని భోజనం చేసిన కేటీఆర్, హరీశ్ రావు
- తమకు ఏం కావాలో సర్వర్లను అడిగి తెప్పించుకున్న నేతలు
- సరదాగా మాట్లాడుకుంటూ భోజనం చేసిన నేతలు



**హైదరాబాద్ నవంబర్ 28 (ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్‌రావు హైదరాబాద్ బీఆర్ఎస్ భవన్‌లో కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. ఈ ఇద్దరు నేతలు టేబుల్‌పై ఎదురెదురుగా కూర్చొని భోజనం చేశారు. తమకు ఏం కావాలో సర్వర్లను అడిగి మరీ తెప్పించుకున్నారు. సరదాగా మాట్లాడుకుంటూ వారుభోజనం చేశారు . ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

### మూసీ ప్రాజెక్టుపై వాస్తవాలను దాచి పెడుతోంది : హరీశ్ రావు

మూసీ ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని హరీశ్ రావు విమర్శించారు. అంతకుముందు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... పార్లమెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందని, ఇది సిగ్గుచేటు విషయమన్నారు. మూసీ ప్రాజెక్టుపై కేంద్రానికి, పార్లమెంట్‌కు ఒకటి చెప్పి... మరొకటి అమలు చేస్తున్నారని విమర్శించారు. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేస్తున్నట్లు పార్లమెంటుకు చెప్పారని, ఇది అవాస్తవమన్నారు.

# ఇథనాల్ కంపెనీకి నా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదు

మెదటిపేజీ తరువాయి

అబద్ధాలు మాట్లాడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు వాటాలు న్నాయని నిరూపిస్తే వాళ్లకే రాసిస్తానని చెప్పారు. ఇథనాల్ కంపెనీ వద్దని అక్కడి గ్రామస్తులు ధర్నాలు చేస్తున్నారని, దానిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల న్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియా తో మాట్లాడారు. రాజమండ్రి దగ్గర ఒక డిస్టిలరీస్ కంపెనీలో 8 మంది డైరెక్టర్లలో ఒకరిగా నా కుమారుడు ఉన్నారని, 2016లోనే దానికి రాజీనామా చేశాడన్నారు. అదే ఏడాది ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఏపీలో ఒప్పందం కుదిరిందని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నారని తెలిపారు. పాత పేపర్ పట్టుకుని తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. ఇథనాల్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. దానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వమే అనుమతి ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమన్నారు. లగచర్లలో కేటీఆర్ కుట్ర చేశారని ప్రభుత్వం ఆరోపణలు చేసిందన్నారు. రాష్ట్రంలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయిందని, రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో వున్నారని చెప్పారు. శుక్రవారం అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహిస్తామని తలసాని చెప్పారు. రేపు ఉదయం నిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు బసవతారకం కేన్సర్ హాస్పిటల్ నుంచి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ దీక్షా దివస్ నిర్వహిస్తామని వెల్లడించారు. వేల మంది గులాబీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

# ప్రధాని మోడీ హత్యకు ప్లాన్ అంటూ ఫోన్ కాల్

మెదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ, నవంబర్ 28 (ఆర్ఎన్ఎ): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హత్య బెదిరింపులు వచ్చాయి. ఓ మహిళ ముంబై పోలీసులకు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొంది. గురువారం ఉదయం ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఫోన్‌కాల్‌ను ట్రేస్ చేయగా.. 34 ఏళ్ల మహిళ ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన మహిళను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సదరు మహిళ మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులు భావిస్తున్నారు.

# కమలం, కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నాయ్

**హైదరాబాద్, నవంబర్ 28(ప్రజాక్షేత్రం:**

రాజకీయ లబ్ధి కోసం కమలం, కాంగ్రెస్ నేతలు కలిసికట్టుగా పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరు మెదపరని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ చేతిలో కమలం జాగ్రత్తగా ఉందంటూ ఎద్దేవా చేశారు. చీకటి రాజకీయ ప్రయోజనాల కోసం 'చేతి' కలుపుతూ చోటేభాయ్ కోసం కలిసి పని చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదగాలని, అంతా కలసికట్టుగా పనిచేయాలని ప్రధాని మోదీ ఆ పార్టీ ఎంపీలకు సూచించిన విషయం తెలిసిందే. ప్రధాని వ్యాఖ్యలపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'కలిసికట్టుగానే పని చేస్తున్నారు మీ కమలంనేతలు. కాంగ్రెస్ నేతలతో కలిసిపోయి మరీ పని చేస్తున్నారు. చోటేభాయ్ కు వ్యూహకర్తగా.. కాంగ్రెస్ కట్టర్ కార్యకర్తలుగా విశ్రమించకుండా పని చేస్తున్నారు. చీకటి రాజకీయ ప్రయోజనాల కోసం 'చేతి' కలుపుతూ చోటే భాయ్ కోసం కలిసి పని చేస్తున్నారు. ఎన్ని అరాచకాలు జరిగినా ఒక్కరూ నోరుమెదపరు. రేవంత్ మీద ఈగ వాలకుండా కాపాడుకుంటారు. హైడ్రా మంచిదంటారు, మూసి కావాలంటారు, ఏమన్నా అంటే నిద్ర నటిస్తారు. పిల్లలు చనిపోయినా, రైతు గుండె పగిలినా, గిరిజనులను చెరపట్టినా.. చప్పట్లు కొడతారు. తెలంగాణలో వారి చేతిలోనే కమలం ఉంది.. జాగ్రత్తగా.. భద్రంగా!' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన సీఎం

మెదటిపేజీ తరువాయి

ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశ పూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### ఫుడ్‌పాయిజన్‌పై టాస్క్‌ఫోర్స్

రాష్ట్రంలోని గురుకులాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. బీఆర్ఎస్ పోరాటానికి తలొగ్గిన రేవంత్ సర్కార్.. ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించి కారణాలను తేల్చేందుకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. టాస్క్‌ఫోర్స్ కమిటీలో ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారి ఉండనున్నారు. వీళ్లు గురుకులాలు, హాస్టళ్లు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లోని ఆహార భద్రతను పర్యవేక్షించనున్నారు. ఫుడ్ పాయిజన్ జరిగినప్పుడు కారణాలు తేల్చి, బాధ్యులను గుర్తించనున్నారు. టాస్క్‌ఫోర్స్‌తో పాటు రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీలో హెడ్ మాస్టర్, ఇద్దరు పాఠశాల సిబ్బంది ఉండనున్నారు. ఈ కమిటీ వంట చేసే ముందు కిచెన్‌ను పరిశీలించి పరిశుభ్రతను నిర్ధారించాల్సి ఉంటుంది. అలాగే ఫుడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు భోజనం రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలి. ఈ మేరకు ఫేడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, గురుకులాల్లో పరిస్థితిని అధ్యయనం చేసేందుకు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల బాట నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ సీనియర్ నాయకులు మహిళ నేతలు సందర్శించనున్నారు. అలాగే గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు.

# ఎఫ్‌బీఐ ఛార్జిషీట్‌లో నా పేరు ఎక్కడా లేదు

మెదటిపేజీ తరువాయి

తాడేపల్లి నివాసంలో మీడియాతో మాట్లాడిన జగన్.. చాలా అంశాలపై స్పష్టత ఇచ్చారు. ఎఫ్‌బీఐ ఛార్జిషీట్‌లో తన పేరు ఎక్కడా లేదని వివరించారు. తనకు లంచం ఆఫర్ చేసినట్టు ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసు కోకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అదానీని చాలా సార్లు కలిశా. రాష్ట్రంలో అదానీకి చాలా ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. అదానీతో భేటీకి, విద్యుత్ ఒప్పందాలకు సంబంధం లేదు. తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తా. నా పరువు ప్రతిష్ఠలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు. తప్పుడు ప్రచారం చేసిన వారికి లీగల్ నోటీసులు ఇస్తాం. పరువు నష్టం దావాలు వేయబోతున్నాం. అమెరికాలో పెట్టిన కేసు గురించి నాకు తెలియదు. బైడెన్ పేరు ఉంటే ఆయనను అడుగుతారా' అని జగన్ ప్రశ్నించారు. 'తక్కువ రేటుకు విద్యుత్ తీసుకొస్తే.. నన్ను పొగాల్సిందిపోయి.. నన్ను సన్మానించాల్సింది పోయి ఇవన్నీ అభాండాలు వేస్తున్నారు. 2.49 రూపాయలకు నేను కరెంట్ తీసుకొచ్చా. ధర్మం, న్యాయం ఉండాలి కదా.. మంచి చేసినోడి మీద రాళ్లు వేయడం ఏంటీ. ప్రభుత్వ ఖజానాకి భారం తగ్గించడం కూడా సంపద సృష్టే కదా.. ఏమంటావ్ నారా చంద్ర బాబు నాయుడు' అని జగన్ ప్రశ్నించారు. 'రాష్ట్రం తిరోగమనం వైపు పయనిస్తోంది. రెడ్‌బుక్ పాలనతో రాజ్యాంగానికి తూట్లు పొడిచారు. రాష్ట్రంలో లిక్కర్, ఇసుక స్కామ్‌లతో పాటు.. పేకాట క్లబ్బులే కనిపిస్తున్నాయి. కలెక్షన్ మెకానిజంతో మాఫియా నడుస్తోంది. ఆరోగ్యశ్రీలో రూ.2 వేల కోట్ల బకాయిలు ఉన్నాయి. విద్యాదీవెన లేక డ్రాపౌట్లు పెరుగుతున్నాయి.' అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. వాలంటీర్లకి రెట్టింపు వేతనం ఇస్తానని హామీలిచ్చిన చంద్రబాబు.. గెలిచాక ఉన్న ఉద్యోగాలకే ఎసరు పెట్టేశారు. గ్రామాల్లోనే వందలాది సేవలు అందిస్తూ గ్రామ స్వరాజ్యం సాధించాం. ప్రజలకి వ్యయ ప్రయాసలు లేకుండా గుమ్మం ముందుకే ప్రభుత్వాన్ని తీసుకొచ్చాం. ఐదేళ్లు అభివృద్ధి దిశగా అడుగులు వేసిన రాష్ట్రం.. ఆరు నెలలుగా తిరోగమనం దిశగా వెళ్తోంది' అని జగన్ విమర్శించారు. 'గడప వద్దకే మెరుగైన వైద్యాన్ని తీసుకొచ్చి.. ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేశాం. డేట్ చెప్పి మరీ పథకాలు అందించాం. ఏ ఒక్కర్నీ విస్మరించకుండా నిష్పక్షపాతంగా అందించాం. ఐదేళ్లు ఆరోగ్యశ్రీతో పేదోళ్ల ఆరోగ్యానికి భద్రతతో పాటు భరోసాగా నిలిచాం. సాధ్యమేనా అని ఎగతాళి చేసిన వాళ్లు ముక్కున వేలేసుకునేలా చేశాం. కార్పొరేట్ స్కూళ్లకి సర్కారు బడి పోటీని ఇవ్వగలదా అనే పరిస్థితులను నుంచి కార్పొరేట్ స్కూళ్లు అసూయపడేలా ఐదేళ్లలో సర్కారు బడుల్ని తీర్చిదిద్దాం' అని జగన్ వ్యాఖ్యానించారు.

# దివ్యాంగుల త్వరలోనే రూ.6,000 పింఛన్

మెదటిపేజీ తరువాయి

పింఛన్‌ని త్వరలోనే రూ.6,000కి పెంచుతామని అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన దివ్యాంగుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పింఛన్ పెంపుపై ఆమె మాట్లాడారు. అలాగే దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ నింపుతామని అన్నారు. మిగతా వారికీ పెంపు: పెన్షన్ పెంపు అనేది ఒక్క దివ్యాంగులకు మాత్రమే ఉండదు. పెంచితే.. అన్ని రకాల పింఛను దారులకూ పెంపు ఉంటుంది. ఆ రకంగా చూస్తే వృద్ధులు, బీడీ కార్మికులు ఇలా అందరికీ పెంపు వర్తిస్తుంది. అందువల్ల పెన్షన్ పెంపు అనేది ఇప్పుడు కీలక అంశంగా మారింది. పెంపు ఎప్పుడో మంత్రి క్లారిటీ ఇవ్వలేదు. అతి త్వరలో అన్నారు. అది ఎప్పుడో మాత్రం చెప్పలేదు. డిసెంబర్‌లో పెంపు ఉండే అవకాశాలు లేవు. ఎందుకంటే.. మిగిలిన రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాలకు ఇచ్చేందుకే డబ్బు లేదు. అలాంటప్పుడు పెన్షన్ పెంపు డిసెంబర్‌లో ఉండటం కష్టమే. మరి జనవరి నుంచి ఇస్తారా అనేది చూడాలి. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుంది. అందువల్ల జనవరి నుంచి పెన్షన్ పెంచితే, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు అవుతుంది. పెంచకపోతే మాత్రం పెన్షన్ దారులను మోసం చేసినట్లే అవుతుంది. అందుకే.. పెంపు ఎప్పుడా అని వారు ఎదురుచూస్తున్నారు. ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో మాట ఇచ్చినట్లుగానే పెన్షన్లను పెంచాయి. కూటమి ప్రభుత్వం జూన్‌లో అధికారంలోకి వచ్చినా, పెన్షన్లను మాత్రం ఏప్రిల్ నుంచే పెంచింది. దాంతో ఏపీలో పెన్షనర్లు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో మాత్రం పెన్షన్లను పెంచకపోవడంతో వారంతా.. పెంపు ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా పెంచితే, వారు కూడా హర్షం వ్యక్తం చేస్తారు.

# ఈ నగరానికి ఏమైంది?

మెదటిపేజీ తరువాయి

సిగరెట్ పీకలు, బొద్దింకలు లాంటివి ప్రత్యక్షమవుతున్నాయి. ఇటీవల వరుసగా జరిగిన ఈ సంఘటనలు చూసి.. ఈ నగరానికి ఏమైందని బిర్యానీ లవర్స్ ప్రశ్నిస్తున్నారు. మొన్న ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని ఓ ప్రముఖ రెస్టారెంట్‌లో చికెన్ బిర్యానీ తింటుండగా.. తాగేసిన సిగరెట్ పీక కనిపించిన ఘటన అందరికీ తెలిసిందే. తాజాగా బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 3 లోని ఓ ప్రముఖ హోటల్‌లో తింటున్న బిర్యానీలో బొద్దింక ప్రత్యక్షం అయ్యింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ ఘటనపై జీహెచ్ఎంసీ ఎక్స్ వేదికగా స్పందించింది. ఈ ఘటనపై విచారణ జరిపి.. తమ ఆహార భద్రత బృందం తనిఖీలు చేసి సమస్య పరిష్కరిస్తామని కామెంట్ చేసింది. కాగా, నగరంలో దాదాపు చిన్న హోటళ్ల నుంచి పెద్ద స్టార్ హోటళ్ల వరకు ఆహార నాణ్యత పాటించడం లేదని నెటిజన్స్ ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఘటనలు చూస్తుంటే.. హోటల్స్‌లో ఫుడ్ తినకపోవడమే మంచిదని నెటిజన్లు భావిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటళ్లపై దాడులు చేస్తున్నప్పటికీ యజమానులు ఆహార నాణ్యత విషయంలో నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

### మేనిఫెస్టోలో ప్రగల్భాలు పలికి.. అమలుల్లో మాత్రం శూన్యం

**హైదరాబాద్, నవంబర్ 28(ప్రజాక్షేత్రం:**

ప్రతిచిన్న గ్రామానికి ప్రైమరీ స్కూల్, ప్రతి రెవెన్యూ గ్రామానికి అప్పర్ ప్రైమరీ స్కూల్, హైస్కూల్ ఏర్పాటు చేస్తామని అభయహస్తం మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రగల్భాలు పలికారని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం కాకముందే జీరో స్కూల్ పేరిట 1,899 స్కూల్లు, 10 మందిలోపు విద్యార్థులు 4,314 స్కూళ్లు మొత్తం కలిపి 6,213 స్కూల్స్‌ని శాశ్వతం గా మూసి వేసే ప్రణాళికలో భాగంగానే ఆ స్కూల్లో పనిచేసే 5,741 మంది టీచర్లను బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం 7,289 కోట్లతో మన ఊరు మన బడి, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం సన్న బియ్యంతో పౌష్టిక ఆహారం అందించారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ సర్కారు వచ్చీ రాగానే సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం రద్దు చేయడం, మన ఊరు మన బడి ప్రోగ్రాం కొనసాగించకపోవడం, పురుగులన్నం, విషాహారంతో మధ్యాహ్న భోజనం వల్ల ప్రభుత్వ పాఠశాల పరపతి తగ్గి ఎన్‌రోల్‌మెంట్ తగ్గుతోందని పేర్కొన్నారు. ఒక్క సంవత్సరం లోనే 6,213 ప్రభుత్వ స్కూల్స్ మూత పడే దుస్థితికి రేవంత్ సర్కారు దిగజార్చిందని మండిపడ్డారు.

# వయనాడ్ ఎంపీగా ప్రియాంకగాంధీ ప్రమాణస్వీకారం

మెదటిపేజీ తరువాయి

ప్రియాంక.. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు. తొలిసారి లోక్‌సభలో అడుగు పెట్టిన ప్రియాంక.. చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సోనియా, రాహు ల్‌తోపాటు.. ప్రియాంక పిల్లలు రైహాన్ వాద్రా, మిరయా వాద్రా కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన తల్లికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమిత మైన ప్రియాంకగాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన్నఅత్యధిక మెజార్టీరికార్డును ఆమె తుడిచివేశారు.

# దూకుడు పెంచిన సర్కార్..

మెదటిపేజీ తరువాయి

ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తాజాగా చెప్పారు. దీనికి అనుగుణంగానే కుల గణన కోసం ముందుగా కొత్త బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతమున్న కమిషన్ గడువు ఆగస్టు 31వ తేదీతో ముగిసింది. కొత్త కమిషన్ చైర్మన్, సభ్యులపై సీఎం రేవంత్ ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

### త్వరలో కొత్త కమిషన్..

త్వరలో కొత్త కమిషన్‌ను ప్రకటిస్తామని ముఖ్యమంత్రి ఇటీవల మీడియాతో చెప్పారు. దీంతో పంచాయతీ ఎన్నికలు ఎప్పుడనే చర్చ రాజకీయ వర్గాల్లో ఊపందుకుంది. కాగా బీసీ కమిషన్ ఏర్పాటైన వెంటనే యుద్ధ ప్రాతిపదిక కుల గణన చేపడుతుంది. కుల గణనకు అవసరమైన విధివిధానాలు, నమూనాలు, పద్ధతులు, సర్వే ప్రశ్నలపై ప్రభుత్వం ఇప్పటికే ఒక అవగాహనకు వచ్చినట్లు తెలిసింది. ఆయా రాష్ట్రాల్లో చేపట్టిన కుల గణనపై సమాచారాన్ని కూడా తెప్పించుకున్నారు. బిహార్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో చేపట్టిన కుల గణనపై అధ్యయనం చేశారు. కుల గణనకు అవసరమైన నిధుల్ని సమకూర్చాలని ఆర్థిక శాఖకు సమాచారాన్ని చేరవేసినట్లు తెలిసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిధుల కేటాయింపునకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పినట్లు సమాచారం. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే తన పనిలో తానుంది. వార్డుల వారిగా ఓటర్ల వివరాలు తెప్పించే పని మొదలుపెట్టింది. గురువారం జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తగు సూచనలిచ్చారు.

### కుల గణనకు ఎంత కాలం?

కుల గణనకు సంబంధించి ఇతర రాష్ట్రాల్లో చేపట్టిన ప్రక్రియను పరిశీలిస్తే.. తెలంగాణలో రెండు నుంచి ఆరు నెలల సమయంలో కుల గణన పూర్తి చేయవచ్చు. అయితే యుద్ధప్రాతిపదికన చేపడితే రెండు నెలల్లో పూర్తి చేయవచ్చుననే ప్రతిపాదనకు ప్రభుత్వం ఓకే చెప్పినట్లు తెలిసింది. అయితే ఈ కసరత్తునంతా బీసీ కమిషన్ ఆధ్వర్యంలో జరగాలి.అప్పుడే దానికి చట్టబద్ధత ఉంటుంది. కొత్తగా కమిషన్ ఏర్పాటు అయిన వెంటనే గణన చేపడితే ప్రక్రియ రెండు నెలల్లోపు పూర్తవుతుంది. వచ్చిన డేటాను క్షేత్రస్థాయి పరిశీలన చేసి, దాన్ని విశ్లేషించే కసరత్తు కమిషన్ చేయాల్సి ఉంటుంది. ఇది పూర్తయిన తర్వాత రిజర్వేషన్ల శాతంపై కమిషన్ ఒక నిర్ణయానికి వస్తుంది. ఈ లెక్కన సెప్టెంబరులో కమిషన్ ఏర్పాటయితే కుల గణనకు నవంబరు వరకు సమయం తీసుకునే అవకాశం ఉంది. తర్వాత ఒకటి రెండు నెలల్లో వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి రిజర్వేషన్లపై తుది అంచనాకు రావొచ్చు.

### 15 రోజుల ముందుగా షెడ్యూల్..

డిసెంబరు, జనవరి మొదటి వారంలో ఇదంతా పూర్తయ్యే అవకాశం ఉందని ప్రభుత్వాధికారి ఒకరు చెప్పారు. ఎన్నికలకు 15 రోజుల ముందుగా షెడ్యూల్ వెలువడుతుంది. ఈ లెక్కన జనవరి నెల చివరి వరకు రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ముగిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక రాష్ట్రంలో పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేసిన తర్వాతనే పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఒకటి రెండు నెలల్లో ఈ ప్రక్రియ ను పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తే.. కాంగ్రెస్ కు ప్రజల నుంచి సానుకూలత ఉంటుందని, ఆ దిశగా ముందుకెళ్లాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

## బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్టణం, నవంబర్ 28 (ప్రజాక్షేత్రం):**

బలహీన వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కొనియాడారు. సమసమాజ స్థాపనకు పాటుపడటంతో పాటు, పేదలకు అన్ని విధాలుగా అండగా నిలిచారని పేర్కొన్నారు. గురువారం పూలే వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక నౌరోజీ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమాజానికి పూలే అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకొని అతని బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, సమసమాజ స్థాపనకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపు నిచ్చారు.జీవీఎంసీ ఏడీసీ రమణమూర్తి, బీసీ సంక్షేమ అధికారిణి శ్రీదేవి, బీసీ సంఘం ప్రతినిధి పితాని ప్రసాద్, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సేవకు మారుపేరు వానపల్లి రవికుమార్ విఎమ్ఆర్డిఏ చైర్మన్ ప్రణవ్



**విశాఖపట్నం, నవంబర్ 28(ప్రజాక్షేత్రం):**

దివంగత నేత వానపల్లి రవికుమార్ జయంతి సందర్భంగా గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా సినియర్ నాయకుడుగా విశాఖ ప్రజలు అందరికి అందుబాటులో ఉంటూ అనేక కార్యక్రమాలు నిర్వహించారు. సేవకు మారు పేరు వానపల్లి రవి కుమార్ అని ఆయన లేనిలో టు తీర్చలేనిదని, యువత వానపల్లి రవికుమార్ ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వానపల్లి సత్య బీసీ సాధికార రాష్ట్ర పద్మశాలి కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ పద్మశాలి జిల్లా కన్వీనర్ పప్పు రాజారావు మాజీ రజక కార్పొరేషన్ చైర్మన్ రాజమండ్రి నారాయణ, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు కోటా నరేష్ అనుసూరి మధు.నాయకులు బడిగింటి నీలకంఠం , దొకర అప్పల నాయు డు నాగవంశం సాధికార రాష్ట్ర కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## మత్స్యకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం..

- కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం..
- నీలం మధు ముదిరాజ్...
- జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో మత్స్య సంఘం భవనం ప్రారంభించిన నీలం మధు..





**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజవర్గం నవంబర్ 28 (ప్రజాక్షేత్రం)**

మత్స్యకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని మెదక్ పార్ల మెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నా రు.గురువారం జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్ గారి ఆధ్వర్యంలో మత్స్య సంఘం భవన ప్రారంభోత్సవంతో పాటు సత్యనారాయణ వ్రతం, కార్తీక మాస వన భోజనా లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. మత్స్యకారుల ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చెరువుల్లో చేపల పెంపకానికి చేప పిల్లల పంపిణీ ప్రక్రియను ప్రారంభిం చిందని, మత్స్యకారుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్తీక మాసం సందర్భంగా శివ కేశవులని పూజిస్తూ ఏర్పాటు చేసిన వన బోజనాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వన బోజనా లు ఐక్యతను సూచించడంతో పాటు మనషుల మధ్య స్నేహభావం పెంపొదిస్తుందని తెలిపారు. మనం ఐకమత్యంగా ముందుకు కదిలితేనే సమాజంలో మన జాతికి గుర్తింపు లభిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు లు శ్రీకాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్,కాంగ్రెస్ నాయకులు ఎట్టయ్య, మండల అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, గారెల మల్లేష్, మాణి క్యరావ్, లక్ష్మణ్ యాదవ్, వెంకటేశ్,అశోక్,గణేష్,వీరేష్, పూజరి రాజు, సాయి,శ్రీశైలం,రఘు, మహిళలు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు యువత కృషి అవసరం

- పర్యావరణ హితంగా జీవించాలి
- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలి
- డాక్టర్ ఎం వివి మురళీ మోహన్, కేంద్ర కార్యవర్గ సభ్యులు, భారత ప్రజారోగ్య సంస్థ




**విశాఖపట్నం, నవంబర్ 28(ప్రజాక్షేత్రం):**

పర్యావరణ పరిరక్షణకు యువత కృషి చెయ్యాలి అని భారత ప్రజారోగ్య సంస్థ కేంద్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఎం వివి మురళీ మోహన్ కోరారు. గురువారం ఉదయం ఎంవిపి కాలనీలోని సెవెంత్ డె అడ్వెంటిస్ట్ విద్యా సంస్థ లో వ్యూస్ సంస్థ కోఆర్డినేటర్ జె. రాజేశ్వరి నేతృత్వంలో, ఆస్ట్రేలియన్ కాన్సలేట్ జనరల్ సంస్థతో కలిసి నిర్వహించిన క్లైమేట్ ఫర్ యూత్ ఏక్షన్ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడారు. శీతోష్ణస్థితి వేడెక్కకుండా యువత పూర్తి స్థాయిలో కృషి చెయ్యాలి అని కోరారు. మొక్కలు నాటి పెంచాలని, అడవులు, కొండలు, గుట్టలు పరిరక్షణకు కృషి చెయ్యాలి అన్నారు . నదులు, వాగులు, సముద్రాల లోనికి హానికరమైన రసాయనాలు, భార లోహాలు, హాని కలిగించే ప్లాస్టిక్ వ్యర్థాలు వెళ్లకుండా చూడాలని, ప్రజలను చైతన్య పరచాలని కోరారు. సంస్థ కో ఆర్డినేటర్ జె రాజేశ్వరి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విశాఖపట్నం లో పలు సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమాలు తాను స్వయంగా విద్యా సంస్థల్లో నిర్వహించడం ఆనందంగా ఉంది అన్నారు. సంస్థ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ మాట్లాడుతూ తమ విద్యా సంస్థలో అనేక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నాం అని వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ జితేందర్ సింగ్, టీచర్ స్వాతి సింగ్, ఎకో వారియర్ జెవి రత్నం, గ్రీన్ వాలంటీర్స్ జె. రవితేజ, ఐ. కృష్ణ కుమారి తదితరులు మాట్లాడారు.

# కాసాల 12వ వార్డులో డ్రైనేజ్ మోరిలో పూరుకుపోయిన చెత్త

- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు వాహనదారులు
- డ్రైనేజ్ పై డబ్బా డబ్బా కింద చెత్త పంచాయతీ సెక్రెటరీ చర్యలు తీసుకోవాలి





**సంగారెడ్డి జిల్లా నవంబర్ 28 (ప్రజాక్షేత్రం)**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోకసాల పంచాయతీ 12వ వార్డులో మోరి డ్రైనేజీ డబ్బా కింద చెత్త డబ్బా షెల్టర్ పెట్టడం ఏంటి అని కాసాల గ్రామస్తులు ఆరోపిస్తారు. వెంటనే మోరీల కింద ఉన్న చెత్తను డబ్బాలు తొలగించాలని కోరారు మోరి డ్రైనేజ్ వల్ల వ్యర్థ పదార్థాలు చేరుకొని మురికిగా మారాయని ప్రజలు వాపోతున్నారు. ఇష్ట సారంగా చేస్తున్నారు రోడ్డు పక్కనే ఎక్కడపడితే అక్కడ చెత్త చదరం శుద్ధ తాండవిస్తుంది. ప్రజలు మాట్లాడుతూ మోరిలో పోర్చుకుపోతున్న చెత్తను తీసివేయాలని ప్రజలు కాసాల గ్రామపంచాయతీనీ కోరుతున్నారు. వాహనదారులకు దుర్వాసన భరించాల్సిందేన అసలు బాధ్యతముతంగా ఉండాల్సిన వారు శుభ్రత పట్ల నిర్లక్ష్యం విహరిస్తున్నారు కొంతమంది వ్యాపారులు ప్రతిరోజు సాయంత్రం కూడా రోడ్ల పక్కన ఇలా వ్యర్థ పదార్థాలును పడేయడం వాహనదారులు కూడా దుర్వాసన వల్ల మలేరియా డెంగు అనేక వ్యాధులు వస్తాయని తెలిపారు. వెంటనే కాసాల గ్రామపంచాయతీ సెక్రటరీ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

# మొబైల్ ఫోన్ పోయిందా

- అయితే మూడు జాగ్రత్తలు పాటించండి
- బాధితులకు హత్నూర మండల ఎస్సై కె, సుభాష్ సూచన



**సంగారెడ్డి జిల్లా నవంబర్ 28 (ప్రజాక్షేత్రం)**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలో వివిధ గ్రామాలలో ఇటీవల కాలంలో విలువైన మొబైల్ ఫోన్ జాగ్రత్తగా వల్ల పోగొట్టుకోవడమే చోరీకి గురి కావడమే లాంటి సంఘటనలు బాగా జరుగుతున్నాయి అని ఇలాంటి సందర్భంలో బాధితులు వెంటనే అప్రమత్తమై మూడు విధానాలు జాగ్రత్తగా పాటించినట్లయితే ఫోన్లు రికవరీ అయ్యే అవకాశాలు ఉన్నాయని హత్నూర ఎస్సై కే సుభాష్ సూచించారు. ఫోన్ పోగొట్టుకున్న బాధితుల కోసం రాష్ట్రం ప్రభుత్వం ప్రత్యేకించి సీఈ ఐఆర్ అనే పోర్టల్ ను ఏర్పాటు చేస్తుందని హత్నూర ఎస్సై తెలిపారు. మొదటి విధానంలో ఫోను వెంటనే అదే నెంబర్ పై కొత్త సిమ్ తీసుకొని సి ఈ ఆర్ పోర్టల్‌ను ఓపెన్ చేసి అందులో ఫోన్ నెంబర్ తో పాటు ఇతర వివరాలను ఆప్ లోడ్ చేసుకోవాలని ఆ వెంటనే ఫోన్ ఎక్క డుందని విషయాలు తెలుసుకోవడానికి ట్రైపింగ్ మొదలవుతుందని సూచించారు రెండో విధానంలో సొంతగా యాప్ లోడ్ చేసుకోవడం రాకపోతే అందుబాటులో ఉన్న మీ సేవలో కేంద్రంలో సి ఈ ఆర్ పోర్టల్‌లో అప్ లోడ్ చేయించాలని ఆ వివరాలు పోలీసులకు రెఫర్ చేస్తారని చెప్పారు. మూడో విధానంలో నేరుగా పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చని ఎస్ ఐ కే, సుభాష్ సూచించారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న సంబరాల్లో బాధితులు ఈ మూడు విధానాలను అనుసరిస్తే పోయిన విలువైన ఫోన్లను తిరిగి రికవరీ కావడానికి విచారణ చేయడం సులువు అవుతుందని పైగా కచ్చితంగా ఫోన్ చేతికి అందే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు

## సిపిఎం నల్గొండ జిల్లా 21వ మహాసభ



**నాంపల్లి నవంబర్ 28(ప్రజాక్షేత్రం)**

సిపిఎం నల్గొండ జిల్లా 21వ మహాసభల సందర్భంగా డిసెంబర్ 2 తేదీన మిర్యాలగూడలో జరిగే ప్రజా ప్రదర్శినితో పాటు గొప్ప బహిరంగ సభకు ప్రజలు శ్రామికులు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఈ సందర్భంగా సిపిఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారునాంపల్లి మండల కేంద్రంలో ఈరోజు ప్రచారంలో భాగంగా కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు సిపిఎం దేశంలో అనేక పోరాటాలు నిర్వహిస్తుందని కార్మికులు రైతాంగం మహిళలు యువకులు యువతులపై జరుగుతున్న అనేక దాడులకు ఉద్యమిస్తుందని అన్నారు రైతులకు గిట్టుబాటు ధర కార్మికులకు కనీస వేతనం మహిళల పట్ల జరుగుతున్న హత్యలు అత్యాచారాలకు నిరసనగా పోరాటాలు చేసిందన్నారు పోరాటాల గడ్డ మిర్యాలగూడెం డిసెంబర్ "2" కు ఇరుపెక్కనుందని ఆయన అన్నారు ఈ మహాసభల్లో గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తులో జరిగే పోరాటాలకు సిద్ధం చేస్తుందని అన్నారు గత బిజెపి ప్రభుత్వంల కాకుండా తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు చేసిన మిగిలిన వాగ్దానాలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి పోరాటాలు చేస్తున్నదని చేస్తుందని ఆయన అన్నారు పండించిన పంటలకు మద్దతు ధర రాక చేసిన అప్పులు తీరక రైతాంగం ఆత్మహత్యలకు నేటికీ కొనసాగుతున్నాయని అన్నారు 2 లక్షల రుణమాఫీ అరులైన వారందరికీ అమలు చేయాలని రైతు భరోసా నిధులు విడుదల చేయాలని భీమా సౌకర్యం కల్పించాలని కౌలు రైతులకు వ్యవసాయ కార్మికులకు 12000 మహిళలకు 25000 చెల్లించాలని ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీల కార్పొరేషన్లు నిధులు కేటాయించాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు లిఈ కార్యక్రమంలో సైదులు వెంకటేష్ మల్లయ్య సరిత వెంకటమ్మ సత్తయ్య రాములు తదితరులు పాల్గొన్నారు



# మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి

- ఈ సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించిన నంద్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు కర్నూలు నగర మేయర్ బి. వై రామయ్య



**కర్నూల్ 28 నవంబర్ ప్రజాక్షేత్రం**

కల్లూరు అర్బన్ : 29 వ వార్డులో ఈ రోజు మహాత్మ జ్యోతిరావు పూలే గారి వర్ధంతి.. వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయులు, సామాజిక ఉద్యమ కారులు మార్గదర్శి "శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే" వర్ధంతి సందర్భంగా జ్యోతిరావు పూలే గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజి ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర మేయర్ బి.వై రామయ్య మరియు డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు మరియు నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
శుక్రవారం 29 నవంబర్ 2024

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన విద్య కమిషన్ చైర్మన్,కలెక్టర్

- ఆడపిల్లలు అధైర్య పడొద్దు
- మగ పిల్లల కంటే ఎందులోనూ తక్కువ కాదు.
- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి.





**కొండాపూర్ నవంబర్ 28(ప్రజాక్షేత్రం):**

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి వసతి సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీ పాఠశాలలు, సంగారెడ్డి ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్ తనిఖీ చేశారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసిన, విద్యా కమిషన్ చైర్మన్, కలెక్టర్లు. ఆడపిల్లలు అధైర్య పడద్దని ఆడపిల్లలు మగవారి పిల్లల కంటే ఎందులోనూ తీసిపోరని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకులూరి మురళి అన్నారు. గురువారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా, మండల కేంద్రమైన కొండాపూర్ లోని కేజీబీవీ పాఠశాలను, కొండాపూర్ మండలం మల్లెపల్లి లోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని, సంగారెడ్డి హాస్టల్ గడ్డలోని ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి తనిఖీ చేశారు ఈ సందర్భంగా సంగారెడ్డి ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్ లో కలెక్టర్ , విద్యా కమిషన్ చైర్మన్లు విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు కస్తూరిబా పాఠశాల సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్ లలో వంట గదులు, స్టోర్ రూమ్‌లు, డైనింగ్ హాలు, మూత్రశాలలో మరుగుదొడ్లు, గదులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం నేను ప్రకారం పెట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థులతో విద్యా కమిషన్ చైర్మన్ మాట్లాడారు ధైర్యం చెందొద్దని పోటీపడి అనుకున్నది సాధించాలని,ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యాన్ని సాధించేవరకు విద్యపై దృష్టి సారించాలని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నత పదవుల్లో ఉన్న ఎంతోమంది అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే అన్నారు. సంక్షేమ వసతి గృహాలు ,సంక్షేమ గురుకుల పాఠశాలలో కేజీబీవీబీలలో భోజనాల తయారీ కోసం వినియోగించే కారంపొడి, అల్లం వెల్లుల్లి పేస్టు, పసుపు, గరం మసాలా, సాంబార్ పౌడర్ లాంటి పొడులను రెడీమేడ్ వి వాడవద్దన్నారు. ఇక్కడే తయారు చేసుకోవాలని సూచించారు. పది రోజులపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల లో సంక్షేమ వసతిగృహా లు, కేజీబీవీ పాఠశాలలు, సంక్షేమ గురుకుల పాఠశాలలో తనిఖీలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ తెలిపారు. చలికాలంను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు వెంటనే బ్లాంకెట్లు , స్వెటర్లు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ను విద్యా కమిషన్ చైర్మన్ ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో అవసరమైన మరమత్తు పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు విద్యార్థి సమస్యలపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదికను అందజేసి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్లు విద్య కమిషన్ చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంగారెడ్డి తాసిల్దార్ దేవదాస్, వార్డెన్లు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## తాగూర్ లేబరేటరీస్‌లో ప్రమాద క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

- సీపీఎం, సీఐటీయూ డిమాండ్.



**పరవాడ, నవంబర్ 27(ప్రజాక్షేత్రం):**

పరవాడ ఫార్మసిటిలోని తాగూర్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందటం, 29 మంది క్షతగాత్రులుగా వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈరోజు సిపిఎం జిల్లా కార్యదర్శి కే లోకనాథం, సిఐటియు అనకాపల్లి జిల్లా కోశాధికారి వీవీ శ్రీనివాస్ రావు, గాజువాక జోన్ సిపిఎం కార్యదర్శి ఎం రాంబాబులు కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించడం జరిగింది. వారికి అందుతున్న వైద్య సౌకర్యాలను వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. మృతులకు కోటి రూపాయలు, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ ప్రమాదంపై తగిన విచారణ చేయాలని ఇంతమంది క్షతగాత్రులు కావటానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని, ప్రమాదం జరిగిన తర్వాత కూడా తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రమాద తీవ్రత పెరిగి విషవాయువులు పీల్చి 29 మంది ప్రాణపాస్థితిలోకి వెళ్లాల్సి వచ్చిందని అన్నారు. సేఫ్టీ పరికరాలు, రక్షణ చర్యలు తీసుకుని ఉంటే ప్రమాద తీవ్రత తగ్గేదన్నారు. ఫ్యాక్టరీ స్పెక్టర్, పొల్యూషన్ కంట్రోల్, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల ప్రాణాలకు యాజమాన్యాలు ప్రాధాన్యత ఇవ్వాలని లేనట్లయితే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## డి.ఎస్.పి ఆధ్వర్యంలో ధర్నా

- సుధాకర్ మహారాజ్......




**నాంపల్లి నవంబర్ 28(ప్రజాక్షేత్రం)**

ఈ రోజు రాష్ట్రంలో పేద, మధ్య తరగతి బిసి, ఎస్సీ ఎస్టి ఈబీసీ ప్రజలకు ఇల్లు, ఉచిత విద్య,వైద్యం, ఉపాధి, భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మండల అధ్యక్షుడు సుధాకర్ మహారాజ్ మాట్లాడారు ఇకనైనా ప్రభుత్వం స్పందించకుంటే రిలే నిరహార దీక్షలు, ఆమరణ దీక్షలు చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్ల కో కన్వీనర్ గిరి మహారాజ్,మరియు మండల నాయకుల కొండల యాదవ్, గిరి రావణ్, చిరంజీవి, సురేష్,నరేందర్,రాజు, శివన్, రమేష్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# 29 నుంచి క్రెడాయ్ ప్రాపర్టీ షో నిర్వహణ

- వేదిక : గాదిరాజు ప్యాలస్
- మూడు రోజుల పాటు నిర్వహణ




**ఎం వి పీ కాలనీ, నవంబర్ 28(ప్రజాక్షేత్రం):**

నగరంలోని ఎంవిపి కాలని గాది రాజు ప్యాలస్ లో నవంబర్ 29వ తేదీ శుక్రవారం నుంచి డిసెంబర్ ఒకటో తేదీ ఆదివారం వరకు మూడు రోజుల పాటు తమ 10వ ప్రాపర్టీ ఎక్స్ పో నిర్వహిస్తున్నట్లు విశాఖపట్నం క్రెడాయ్ చైర్మన్ కెఎస్ఆర్కె రాజు(సాయి) తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు తెలిపేందుకు గురువారం ఎంవిపి కాలని గాదిరాజు ప్యాలస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నవంబర్ 29వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు గాదిరాజు ప్యాలస్ లో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేతుల మీదుగా ఈ 10వ ప్రాపర్టీ ఎక్స్ పో కార్యక్రమం ప్రారంభమవు తుందన్నారు. మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాపర్టీ ఎక్స్ పో లో నగరంలోని సుమారు 70కి పైగా ప్రముఖ నిర్మాణరంగ సంస్థలు పాల్గొని తమ వ్యాపార కార్యకలాపాలను వినియోగ దారులకు ప్రదర్శిస్తా రన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ, యుబిఐ, ఎల్ఐసి, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, ఐడిఎ తదితర జాతీయ బ్యాంకులు కూడా ఫాల్గొంటా యన్నారు. ఈ ఎక్స్ పో లో 7 ప్రముఖ స్టీల్ కంపెనీలు, 35 ఇంటీరియర్ అండ్ ఎక్స్ టీరియర్ కంపెనీలు కూడా ఫాల్గొంటా యన్నారు. ఈ ఎక్స్ పో లో పాల్గొనే వినియోగ దారుల కోసం ప్రతి గంటకు ఒక సారి లక్కీ డిప్ తీసి మంచి బహుమతులు కూడా అందిస్తా రన్నారు. మొత్తం 10,000 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఈ ప్యాలెస్ లో 71 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ ఎక్స్ పో - 2024 కన్వీనర్ సి.హెచ్.గోవిందరాజు మాట్లాడుతూ, విశాఖ నగరానికి భోగాపురం అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్, దీనికి మంచి కనెక్టివిటీ రోడ్, అవసరమైన ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు, మెట్రో రైలు ప్రాజెక్టు, నగరంలోని అంతర రహదారులు తదితర మౌళిక సదుపాయాలను వేగంగా అభివృద్ధి చేస్తే విశాఖ నగరం జాతీయ స్థాయిలో మంచి అభివృద్ధి చెందే నగరంగా రూపుదాల్చి రాష్ట్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజన్ లా తయారవు తుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొత్తగా కొలువు దీరిన కూటమి ప్రభుత్వం నిర్మాణ రంగానికి సంబంధించి పలు సంస్కరణలు తీసుకు వచ్చి తమకు మేలు చేస్తోందన్నారు. భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు, విఎల్టీ, టిడిఆర్ తదితర అనుమతులు సింగిల్ విండో పద్ధతిలో ఇచ్చేందుకు వీలుగా ఈజీ డూఇంగ్ బిజినెస్ కోసం డిసెంబర్ 31వ తేదీన సమగ్రమైన జిఓ రాష్ట్ర ప్రభుత్వం తేనుందన్నారు. ఇసుక కూడా ప్రస్తుతం ఉచితంగానే అందుబాటులోకి వచ్చిందన్నారు. లేబర్ ఛార్జ్, రవాణా ఖర్చులు మాత్రమే వినియోగ దారులు భరించా లన్నారు. విశాఖ నగరానికి టిసిఎస్, ఇన్ఫోసిస్ తదితర పలు సాఫ్ట్ వేర్ కంపెనీలు రానుండటం శుభ పరిణామ మన్నారు. మీడియా సమావేశంలో సంస్థ గౌరవ కార్యదర్శి వి.శ్రీను, వైస్ ప్రెసిడెంట్ ఈ.అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అస్తవ్యస్తంగా విద్యావ్యవస్థ

- విద్యాశాఖ మంత్రి లేకుండా సంవత్సర కాలం
- ప్రభుత్వ పాఠశాల మరియు హాస్టల్ విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలి
- బిజెవైఎం నాంపల్లి మండల అధ్యక్షులు-నాంపల్లి సతీష్



**నాంపల్లి నవంబర్ 28(ప్రజాక్షేత్రం)**

రాష్టంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగుచుస్తున్న ప్రభుత్వం కనీసం స్పందించండం లేదని మండిపడ్డారు. వాంఖిడి ఘటనలో విద్యార్థిని మృతి చెందిన కూడ ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం సరియైన చర్యలు తీసు కోవడం లేదని అన్నారు.తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థపై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగ కుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సర కాలం గడుస్తున్న ఇప్పటివరకు విద్యా శాఖమంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. తక్షణమే రాష్ట్రనికి విద్యాశాఖమంత్రిని నియ మిం చాలని డిమాండ్ చేశారు. నారాయణపెట మాగనూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించలని గటనకు కారణమై న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్టంలో ఇప్పటి వరకు 4 గురు విద్యార్థులు మృతి చెందగా, 920 మంది విద్యార్థులు ఫుడ్‌పాయిజన్‌తో అస్పత్రి పాలయి నారు. నిన్న ఫుడ్ పాయిజన్ తో 20 మంది విద్యార్థులు ఆస్వస్థతకు గురై అస్పత్రిలో చికిత్స పొందుతున్నారని వారికీ మెరుగైన వైద్యం అందిచాలని డిమాండ్ చేశారు. వరుసగా ఫుడ్ పాయిజన్ లు జరుగు తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్ట కుండా నిమ్మకు నిరెత్తినట్టుగా వ్యవహరింస్తుంది. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ పై విచారణ జరిపి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. అదే విధంగా పెండింగ్ లో వున్న ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లని వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీజేవైఎం ఆధ్వర్య ంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చెపడుతామని ప్రభుత్వంని హేచ్చరించారు.

## ఆర్థిక పరిస్థితి చక్కదిద్దాక తులం బంగారం ఇస్తాం

- ఎమ్మెల్యే శ్రీ లినేనావత్ బాలు నాయక్



**చింతపల్లి నవంబర్ 28(ప్రజాక్షేత్రం)**

ప్రజాపాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా నేడు చింతపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, 93మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్ష రూపాయల తో పాటు తులం బంగారం తప్పకుండా ఇస్తామని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ గారు అన్నారు.గత ప్రభుత్వం పెద్దలు 7. 19 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారు అన్నారు.వాటిని తీర్చుకుంటూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.ఈ క్రమంలో కొంత జాప్యం జరుగుతుంది.... తప్ప ఇచ్చిన హామీపై వెనక్కి తగ్గేదే లేదు అన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యం సాగు చేసినా రైతులను బోనస్ గా క్వింటాకు 500 రూపాయలు ఇస్తామన్న హామీలను అమలు చేస్తున్నాం అన్నారు.18 వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేశాం.డిసెంబర్ నాటికి మరో 13 వేల కోట్ల రుణాలు మాఫీ చేస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్, రవి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్,మాజీ జడ్పీటీసీ జంగిడి నర్సింహా యాదవ్,హరి నాయక్,మాస భాస్కర్, యాంగిరేకుల గోవర్ధన్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, దొంతం వెంకట్ నర్సింహా రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్,ముచ్చర్ల యాదగిరి,మాజి ఎంపిటీసీలు సదానందం, కాసారపు శ్రీనివాస్, ఎలినినేటి నర్సింహా,గోవింద్ రవి, ఓరుగంటి యాదయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు రియజ్,తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంత - తీర్చండి చింత



**భీంగల్ నవంబర్ :28 (ప్రజాక్షేత్రం) :**

ఆ రోడ్డు దాటాలంటే వేచి ఉండాల్సిందే... ఇక రోడ్డుపై వెళ్లాలంటే చెప్పనక్కర్లేదు...మరి ఇరుకు రోడ్డులో పెద్ద గుంత ఏర్పడితే ఇక అంతే సంగతులు... అదేందో చదువుతే మీకే తెలుస్తుంది... భీంగల్ పట్టణంలోని అంగడి బజార్‌లో బాలయ్య కిరాణం పక్కన,శ్రీ లింబాద్రి లక్ష్మీనృసింహా స్వామి గ్రామాలయానికి దారి, నందిగల్లి కి వెళ్లే రోడ్డు లో చాలా రోజుల నుండి మురికి కాలువ కల్వర్టు విరిగి పెద్ద గుంత ఏర్పడింది.నిత్యం రద్దీగా గజిబిజిగా ఉండే ఈ రోడ్డులో స్కూల్ బస్సులు,స్కూల్ పిల్లలు, వృద్ధులు అందరూ ప్రయాణిస్తుంటారు. నిత్యవసర సరుకుల కొరకు అంగడి బజారుకు వస్తుంటారు.స్కూలుకు వెళ్లే పిల్లలు, వృద్ధులు,ద్విచక్ర వాహనాలు ఈ గుంతలో పడి అనేక ప్రమాదాలకు గురవుతున్నారు.ఈ గుంత వల్ల పెద్ద ప్రమాదాలు జరగకముందే మున్సిపాలిటీ సిబ్బంది స్పందించి మరమ్మత్తులు చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## చొక్కయ్యగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి రావాలని టీపిసిసి అధ్యక్షుడికి ఆహ్వానం



**భీంగల్ నవంబర్:28(ప్రజాక్షేత్రం):**

భీంగల్ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వెనకాల గల చొక్కయ్యగుట్టపై శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు డిసెంబర్ 2 వ తారీకు సోమవారం నుండి డిసెంబర్ 3 వ తారీకు మంగళవారం వరకు దేవస్థాన కమిటీ బొదిరె సంఘం,బొదిరే గల్లి వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కన్నుల పండువగా నిర్వహించడం జరుగుతుంది.ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా డిసెంబర్ 3వ తారీఖున నిర్వహించే కళ్యాణానికి రావాలని హైదరాబాదులోని గాంధీభవన్ లో టిపిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి శ్రీవారి కళ్యాణానికి రావాలని భీంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొదిరె స్వామి,దేవస్థాన కమిటీ సభ్యులు ఆహ్వానించడం జరిగిందని తెలిపారు.

## ఎస్ఐకు అభినందనలు తెలిపిన బీఆర్ఎస్ శ్రేణులు

**చంద్రుగొండ నవంబర్ 28 (ప్రజాక్షేత్రం):**



చంద్రుగొండ మండలంలో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన శివరామకృష్ణను మండల బీఆర్ఎస్ కమిటీ తరపున శాలువాతో సత్కరించి పుష్పగుచ్చమిచ్చి అభినందనలు తెలిపారు. మాజీ జెడ్పిటిసి కొనకొండ్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు, గుంపెన సొసైటీ వైస్ ఛైర్మన్ నల్లమోతు వెంకట్ నారాయణ, సీనియర్ నేతలు మేడ మోహన్రావు, చిదేళ్ల పవన్ పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజన వంట కార్మికులకు వేతనం చెల్లించాలి




**అశ్వరావుపేట నవంబర్ 28 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్నం భోజన వంట కార్మికులకు రూ.10 వేలు వేతనం పెంచాలని, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు రెట్టింపు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎంఈఓ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించి వినతి పత్రం సమర్పించారు.

## డాటా ఎంట్రీలో తప్పులు దొర్లకుండా చూడాలి

### - ఎంపీడీవో జర్నప్ప



**పెద్దేముల్ నవంబర్28(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు దొర్లకొండా పారదర్శకంగా జరిగేలా చూడాలని బుధవారం ఎంపీడీవో జర్నప్ప కంప్యూటర్ ఆపరేటర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దేముల్ మండలంలోని 38 గ్రామాలలో 14,847 కుటుంబాలు ఉండగా, అందులో 14,571 కుటుంబాల యొక్క సమగ్ర కుటుంబ సర్వే పూర్తయిందని ఆయన పేర్కొన్నారు. దాదాపు వంద శాతం సర్వే పూర్తయినట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇట్టి సర్వే వివరాలు నమోదు చేయడం కోసం 15 కంప్యూటర్లు అందుబాటులో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు డాటా ఎంట్రీ సమయంలో ఎన్యూమరేటర్లు.. కంప్యూటర్ ఆపరేటర్లకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు.

## వెల్లివిరిసిన మతసామరస్యం..

### - అయ్యప్ప మాలధారులకు ముస్లింల భిక్ష



**చొప్పదండి నవంబర్ 28(ప్రజాక్షేత్రం):**

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో అయ్యప్ప మాలధారులకు ముస్లింలు భిక్ష ఏర్పాటు చేసి మత సామరస్యం చాటుకున్నారు. కరీంనగర్‌లోని ధరూల్ ఖైల్ సొసైటీ సభ్యులు సుమారు 150 మంది అయ్యప్ప మాలధారులకు గురువారం భిక్ష ఏర్పాటు చేశారు. గత ఆరేళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సొసైటీ సభ్యులు తెలిపారు. ముస్లింల భిక్షతో ఆ ప్రాంతంలో మత సామరస్యం వెల్లివిరిసింది.

## ఐద్వా మహిళా సంఘం ఫిర్యాదుకు స్పందించిన అధికారులు



**నిజామాబాద్ నవంబర్:28(ప్రజాక్షేత్రం):**

అమరవాడి బాలాజీ సమైక్యలో ఉన్న శ్రీనిధి సమస్యపై ఐద్వా ఇచ్చిన స్టేట్మెంట్పై స్పందించిన మెప్మా ఆఫీసర్లు సీవోలు ఆర్పీలు శ్రీనిధి మేనేజర్ గురువారం హాజరయ్యారు. ఆర్పీ లేదనే కారణంతో శ్రీనిధి డబ్బులు వసూలు చేయకపోవడం వల్ల శ్రీనిధి లో లేని వారికి కూడా సమస్యగా మారిందనీ అలాగే శ్రీనిధి వసూలు చేసిన కొంతమందికి డబ్బులు తీసు కొని ఓచర్లు ఇవ్వక పోవడంతో సభ్యులు ఆందోళనకు గురయ్యారు. కానీ మా దగ్గర బ్యాంకు స్టేట్మెంట్ ఉంది అని మీరు భయభ్రాంతులకు గురికావద్దని సభ్యులకు స్టేట్మెంట్ చూపించారు. బుక్కులు లేని కారణంగా ఎవరు ఎంత అప్పు ఉన్నారో తెలువక శ్రీనిధి వెనుక పడుతుంది అని కారణం చూపెట్టడం జరిగింది. ఆ బుక్‌లో జాడ కూడా త్వరలోనే తెలుస్తాం గతంలో ఐద్వా ఇచ్చిన స్టేట్మెంట్లు 5 లక్షల రూపాయలు సి వాలు ఆర్పీలు తిన్నారని ఇచ్చారు అని ప్రజల్లో మా పరువు పోయింది అని ఆర్పీలు సి ఓ లు అనడంతో గతంలో ఐద్వా ఇచ్చిన స్టేట్మెంట్లో ఎక్కడ కూడా 5 లక్షల రూపాయలు ఆర్పీలు సి ఓ లు తిన్నారు అని మనం ఇవ్వలేదు. మేము ఇచ్చిన స్టేట్మెంట్లో డబ్బులు కట్టించుకుని ఓచర్లు ఇవ్వలేరు అనేదే మనం పెట్టడం జరిగింది. దీనివల్ల కొన్ని అనర్థాలకు దారితీస్తుంది దీన్ని ఆర్పీలు సి ఓ లు తప్పుగా అర్థం చేసుకోవద్దని అని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత స్పష్టం చేశారు సమావేశం అనంతరం సభ్యులు అందరూ మా సమస్యను ఒక కొలిక్కి తీసుకొచ్చారని ఐద్వాకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ మళ్లీ ఒకసారి కూర్చొని శ్రీనిధి తో సంబంధం లేని పది గ్రూపులకు కచ్చితంగా ఐద్వా అండగా ఉండి లోన్లు వచ్చేటట్టు ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఐద్వా నగర కార్యదర్శి వనజ హాజరయ్యారు.

# ధరణి అర్జీలకు మోక్షం.. పెండింగ్ దరఖాస్తులపై నేటి నుంచి స్పెషల్ ఫోకస్...

**హైదరాబాద్ నవంబర్ 28 (ప్రజాక్షేత్రం):**




ధరణి పెండింగ్ దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్‌మిత్తల్ ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో నవీన్‌మిత్తల్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. లక్షకు పైగా పెండింగ్‌లో అర్జీలు ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని అన్నారు. అర్జీలను తహసీల్దార్ స్థాయి అధికారులు స్వీకరించాలని అన్నారు. అనంతరం ఆర్డీఓ స్థాయి అధికారి అర్జీలను వెరిఫై చేయాలని ఆదేశించారు. ఎమ్మార్వో , ఆర్డీఓలు పంపిన వివరాల ఆధారంగా అర్జీలను అడిషనల్ కలెక్టర్ ఆమోదించవచ్చని, తిరస్కరించవచ్చని తెలిపారు. ఫైనల్‌గా కలెక్టర్ తుది నిర్ణయం తర్వాత అడిషనల్ కలెక్టర్ ఆమోదించాలని సూచించారు.

**భారీగా పెండింగ్ అప్లికేషన్ల సంఖ్య..**

గతంలో అన్ని మాడ్యూల్స్ కలెక్టర్లే చేయడంతో.. ఆ పనిభారంతో అప్లికేషన్లు పెండింగ్‌లో ఉండేవని చెప్పారు. ఇప్పుడు వారికి పని తగ్గించి.. అందులో కొన్ని బాధ్యతలు, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, ఆర్డీవోలకు అప్పగించారు. ప్రభుత్వం వచ్చాక 3 సార్లు స్పెషల్ డ్రైవ్‌లు.. అయినా పెండింగ్ అప్లికేషన్లు క్లియర్ కాలేదని అన్నారు. ప్రభుత్వ ఒత్తిడితో దాదాపుగా అన్నీ రిజెక్ట్ చేసుకుంటూ పోయారన్నారు.. ఆ తర్వాత మళ్లీ అప్లై చేసుకోవడంతో పెండింగ్ అప్లికేషన్ల సంఖ్య భారీగా పెరుగుతుందని చెప్పారు. ప్రత్యేకంగా రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, యాదాద్రిలో ఎక్కువ అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గతంలో ధరణి విషయంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని అన్నారు.. కొత్త ఆర్వోఆర్ చట్టం ఈ అసెంబ్లీ సెషన్స్‌లో తీసుకొస్తున్నారని చెప్పారు. ఈ లోపు ధరణి పెండింగ్ అప్లికేషన్లు క్లియర్ చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నామని నవీన్‌మిత్తల్ తెలిపారు.

**జీరో స్టేజికి తీసుకురావాలి...**

కాగా.. పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిశీలించి జీరో స్టేజికి తీసుకురావాలని ఆదేశించారు. దరఖాస్తులు వేగవంతంగా క్లియర్ చేసేందుకు ఎమ్మార్వోలకు అదనంగా లాగిన్‌లు ఇచ్చారు. రోజుకు వంద చొప్పున పెండింగ్ దరఖాస్తులు పరిశీలించాలని లక్ష్యం విధించారు. పరిష్కరించిన ప్రతి దరఖాస్తుకూ ప్రొసీడింగ్ ఆర్డర్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని.. తిరస్కరిస్తే, ఎందుకు రిజెక్ట్ చేశారో తెలుపుతూ రిమార్కులను నమోదు చేయాలని ఆదేశించారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఓపెన్ చేసేందుకు, వాటి పరిష్కారానికి అవసరమైన రిపోర్టులు అప్‌లోడ్ చేసేందుకు ప్రత్యేక లాగిన్‌లు ఇచ్చారు. ఇప్పటి వరకూ తహశీల్దార్లకు ఒకే లాగిన్ ఉండేది.

**మరో లాగిన్ ఇవ్వాలని ఆదేశం...**

ఆ లాగిన్ ద్వారానే ధరణి దరఖాస్తుల పరిశీలన, రిపోర్టుల అప్‌లోడ్, భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేవి. ఇప్పుడు వారికి అదనంగా మరో లాగిన్ ఇవ్వాలని కలెక్టర్లకు మిత్తల్ సూచించారు. ఒక లాగిన్ ద్వారా ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, మరో లాగిన్ ద్వారా భూముల రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించారు. డిప్యూటీ తహసీల్దార్లకు (డీటీ) ఇచ్చిన లాగిన్ ద్వారా ధరణిలో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకూ లాగిన్‌లు ఇచ్చే అధికారం కలెక్టర్లకు ఉండేది. ఆ బాధ్యతలను నుంచి వారిని తప్పించి అదనపు కలెక్టర్లకు అప్పగించారు.

**ప్రత్యేక మాడ్యూల్..**

ప్రతి సమస్య పరిష్కారానికీ ఒక ప్రత్యేక మాడ్యూల్ ఉందని.. వాటి ద్వారా అన్నీ పరిష్కరించాలని సూచించారు. పరిష్కారానికి వీలులేని దరఖాస్తులు ఉంటే కారణాలు చెప్పి రిజెక్ట్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రూల్ పొజిషన్‌కు లోబడి పనిచేయాలని ఆదేశించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొన్ని మాడ్యూల్స్‌లో వచ్చిన దరఖాస్తులకు మాత్రమే ప్రొసీడింగ్ ఆర్డర్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి.. మిగతా దరఖాస్తులను చెక్‌లిస్టులో ఉన్న సమాచారం ఆధారంగా అప్రూవ్ చేసేవారని అన్నారు. ఇప్పుడు ఆ విధానానికి స్వస్తి పలికి.. ప్రొసీడింగ్ ఆర్డర్‌ను తప్పనిసరిగా అప్‌లోడ్ చేసే విధానాన్ని తీసుకొచ్చినట్లు నవీన్‌మిత్తల్ వెల్లడించారు.

# వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 జీవనభృతి కింద చెల్లించాలి

- అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మక సంఘం ( ఏ ఐ పీకే ఎం ఎస్) సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ - ప్రజాపంథా అనుబంధ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ
- అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినపల్లి ప్రభాకర్ డిమాండ్

**అశ్వారావుపేట నవంబర్ 28 (ప్రజాక్షేత్రం):**

పట్టణంలో అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మక సంఘం ( ఏ ఐ పీకే ఎం ఎస్) సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ -






ప్రజాపంథా అనుబంధ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ, తాసిల్దార్ కార్యాలయంలో వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభను ఉద్దేశించి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని వ్యవసాయ కార్మికులకు జీవనభృతి కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు అంద జేయాలని అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం మంజూరు చేయాలని ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయలు కేటాయించాలని వృద్ధులైన వారికి వృద్ధాప్య పెన్షన్ అందజేయాలని తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని పట్టాలివ్వాలని మండలంలో పరిధిలోని ఎర్రగుంటపల్లి వద్ద గిరిజనులు ఇతర పేదలు ఇంటి స్థలాల సమస్యని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాధికారులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు కంగాల కల్లయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు ప్రగతిశీల వేణు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బానిస లక్ష్మణరావు కుంజా అర్జున్ గొంది లక్ష్మి కంగాల గోవిందరావు ఇంకా స్థానిక కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లో బాలికపై సామూహిక అత్యాచారం

**భోపాల్ నవంబర్ 28(ప్రజాక్షేత్రం):**




అంబులెన్స్‌లో ఒక బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. డ్రైవర్, అతడి స్నేహితుడు ఆమెను కిడ్నాప్ చేశారు. కదులుతున్న అంబులెన్స్‌లో అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో ఆ ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని మౌగంజ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణీలు, తల్లులు, అనారోగ్యంతో ఉన్న శిశువులను చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు జననీ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్‌లను అందుబాటులోకి తెచ్చారు. అయితే ఈ అంబులెన్స్‌కు చెందిన డ్రైవర్, అతడి స్నేహితుడు కలిసి 16 ఏళ్ల బాలికను కిడ్నాప్ చేశారు. ఆమెను అంబులెన్స్‌లోకి బలవంతంగా ఎక్కించారు. కదులుతున్న ఆ వాహనంలో ఆ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. కాగా, బాధిత బాలిక దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ బాలికపై లైంగిక దాడి జరిగినట్లు నిర్ధారణ జరిగింది. ఈ నేపథ్యంలో పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అంబులెన్స్ డ్రైవర్ వీరేంద్ర చతుర్వేది, అతడి స్నేహితుడు రాజేష్ కేవత్‌ను నిందితులుగా గుర్తించారు. బుధవారం రాత్రి వారిద్దరిని అరెస్టు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# వెలవెలబోయిన ఫూలే దంపతుల విగ్రహాలు..

### - వర్ధంతిని విస్మరించిన మండల నాయకులు

**బెజ్జంకి నవంబర్ 28(ప్రజాక్షేత్రం):**



అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన జ్యోతిరావు ఫూలే దంపతుల విగ్రహాలు మండల కేంద్రంలో గురువారం వెలవెలబోయాయి. మండలంలోని అధికార, ప్రతిపక్ష, ప్రజాసంఘాల నాయకులు ప్రతియేటా ఫూలే దంపతుల జయంతి,వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించేవారు. జ్యోతిరావు ఫూలే వర్ధంతిని మండలంలోని నాయకులు విస్మరించడంతో చర్చనీయాంశంగా మారింది. జ్యోతిరావు ఫూలే దంపతుల చేసిన కృషిని కొనసాగించడానికి ఇన్నాళ్లు మండలంలోని నాయకులు జయంతి,వర్ధంతి వేడుకలను నిర్వహించారా? లేకా హంగుఅర్భాలకు నిర్వహించారానే సందేహాలు ప్రజల్లో తలెత్తాయి. ఇకనైనా మహానీయుల కృషి,త్యాగాలను నాయకులు తమ స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకోవడం మానుకోవాలని పలువురు సూచించారు.



# కాంగ్రేస్ సీనియర్ నాయకులు అడపా నాగేశ్వరరావు గారి ఆద్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**ములకలపల్లి నవంబర్ 28 (ప్రజాక్షేత్రం):**

మండలం లోని పాతగంగారంగ్రామంలో 100మంది వృద్ధులు, పేదలకు దుప్పట్లు పంపిణీ. చేసిన కాంగ్రేస్ సీనియర్ నాయకులు, మంత్రి తుమ్మల ప్రధాన అనుచరులు అడపా నాగేశ్వరరావు గారు మంత్రి తుమ్మల గారి పుట్టినరోజు సందర్భంగా తన జన్మదిన వేడుకకు పెట్టె ఖర్చుతో పేదలకు సాయం చేయాలన్న మంత్రి తుమ్మల గారి ఆదేశానుసారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ తనకు ఉన్నంత లో పేదలకు సాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాడే లక్ష్మీ, కాంగ్రేస్ నాయకులు వాడే శేషగిరి, సున్నం నాగేష్, చాప వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై 100 మార్కులకు పదో తరగతి పరీక్షలు



**హైదరాబాద్ నవంబర్ 28(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ పదో తరగతి పరీక్షల విధానంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్ష విధానంలో స్వల్ప మార్పులు చేస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై 100 మార్కులకు(ఒక్కో పేపర్‌కు) పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ విధానం 2024-25 విద్యాసంవత్సరం నుంచి అమలు కానున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు అమలు చేస్తున్న ఇంటర్నల్ మార్కులను ఎత్తేస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఇంటర్నల్ మార్కులు 20, వార్షిక పరీక్షల మార్కులు 80గా ఉన్నాయి. ఇకపై విద్యార్థులకు 24 పేజీల బుక్ లెట్ ఇవ్వాలని స్కూల్ ఎడ్యుకేషన్ నిర్ణయించింది.

# రాంగోపాల్ వర్మ క్వాష్ పిటిషన్ వాయిదా

**అమరావతి, నవంబర్ 28ప్రజాక్షేత్రం:**

ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై హైకోర్టులో విచారణ వచ్చే సోమవారానికి వాయిదా పడింది. ఏజీ వచ్చి వాదనలు వినిపిస్తారని, అందుకు సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరిన మీదట న్యాయమూర్తి విచారణను వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఆర్జీవీ తరఫు న్యాయవాదుల వాదనలు వినిపిస్తూ ఒకే అంశంపై పలుచోట్ల కేసులు పెడుతున్నారంటూ ఆరోపించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌పై ఫొటోలు మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టినందుకుగాను రాంగోపాల్ వర్మపై ఒంగోలు, విశాఖ, గుంటూరు జిల్లాలో కేసులు నమోదయ్యాయి. ఈ కేసులపై పోలీసులు రెండు సార్లు నోటీసులు అందించినా వర్మ విచారణకు హాజరు కాకపోవడంతో పోలీసులు హైదరాబాద్, తమిళనాడులో గాలింపులు ప్రారంభించారు. ఇప్పటికే నాలుగురోజులు కావస్తున్న ఆర్జీవీ జాడను పోలీసులు కనుగొనలేక పోతున్నారు.

# విద్యార్థులకు అందించే భోజనంలో రాజి పడొద్దు

- ఎట్టి పరిస్థితుల్లోనాణ్యత విషయంలో రాజి పడొద్దు.
- స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్ సింగ్, ఎంపీడీవో నాగేశ్వర్!!

**నర్సాపూర్ నియోజకవర్గ నవంబర్, 28. (ప్రజాక్షేత్రం)**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశం మేరకు శివంపేట మండల స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్ సింగ్, మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర్ పర్యవేక్షణలో శివంపేట మండలంలోని బీసీ హాస్టల్ గోమారం, కస్తూర్బా గాంధీ వసతి గృహం శివంపేట, గిరిజన బాలుర వసతి గృహం శివంపేట, ఎస్సీ బాలుర వసతి దొంతి వసతి గృహాలను పర్యవేక్షించారు. మండల స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్ సింగ్ విద్యార్థులతో





మాట్లాడి భోజనం బాగుంటుందా? వసతులు ఏ విధముగా ఉన్నాయి అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు సరుకులు ఉంచే స్టోర్ రూమును వంటశాలలను పరిశీలించారు. వడ్డించడానికి సిద్ధం చేసిన ఆహారాన్ని పరిశీలించారు. అనంతరం శివంపేట కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో విద్యార్థులతో కలిసి తనిఖీ అధికారులు మరియు కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయులు కలిసి భోజనం చేశారు. ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ కూరగాయలు, సరుకులు నాణ్యత పై రాజీ పడొద్దని సూచించారు. శివంపేట మండల ఎంపీడీవో నాగేశ్వర్ మాట్లాడుతూ మెనూ ప్రకారం పరిశుభ్రమైన ఆహారాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందజేయాలని వంట పాత్రలను, వంట రూములను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చ నాయక్, శివంపేట కస్తూర్బా గాంధీ ప్రధానోపాధ్యాయురాలు మంజుల, శివంపేట ఎస్టి హాస్టల్ వార్డెన్ యాదగిరి, గోమారం హాస్టల్ వార్డెన్ బాల్ సింగ్, దొంతి హాస్టల్ వార్డెన్ రాజ్ కుమార్, మరియు వసతి గృహముల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల చలో హైదరాబాద్ పోస్టర్ల విడుదల



**నిజామాబాద్ నవంబర్:28(ప్రజాక్షేత్రం):**

ఆర్మూర్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం హలో మాల చలో హైదరాబాద్ పోస్టర్లను విడుదల చేశారు.డిసెంబర్ 1న హైదరాబాద్ లో పెరేడ్ గ్రౌండ్ లో జరిగే మాల మహా గర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని అన్నారు.అనంతరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో- చైర్మన్ అంగరి ప్రదీప్ మాట్లాడుతూ మాలల అస్తిత్వము, ఆత్మగౌరవము, ఐక్యత, అభివృద్ధి, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని ఆర్మూర్ మరియు బాల్కొండ పరిసర గ్రామాల్లోని మాల యువతకు మేధావులకు వివిధ రాజకీయ పార్టీల మాల నాయకులకు కుల3 సంఘాల పెద్దలకు మహిళలకు విజ్ఞప్తి చేశారు.ఆర్మూర్, బాల్కొండ మండలంలోని పట్టణ మరి యు ప్రతి గ్రామం నుండి ఇంటికో మనిషి ఊరికో వాహనంతో వేలాదిగా మాలల అభివృద్ధికి ,ఆత్మగౌరవానికి వ్యతిరేకంగా విధాన నిర్ణయాలు తీసుకుంటున్న రాజకీయ పార్టీల కు తగిన గుణపాఠం చెప్పేందుకై ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అడ్డుకునేందుకై ప్రతి మాలబిడ్డ పెద్ద ఎత్తున హైదరాబాద్ కు తరలివచ్చి మాలల అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారుఈకార్యక్రమంలో ఆర్గుల్ సురేష్,పసుల ముత్తెన్న,జి జి రాం,పులి సాయిరాం, పింజ సుదర్శన్, తలారి చందు,మాదరి రాజన్న, కందే కిరణ్,అగ్గు క్రాంతి,కలిగొట్ సుమన్, టీ యూ డబ్ల్యూ ఐ జె యూ సంజీవ్(పార్దేం),మల్లూరి బాబురావు, తలరి శ్రీకాంత్,కైలాష్, వికాస్ సత్యానందం, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా వచ్చిన ఎస్ ఐ మధుకర్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు


- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్.



**నర్సాపూర్ నియోజవర్గం నవంబర్, 28.( ప్రజాక్షేత్రం)**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన ఎస్ ఐ మధుకర్ రెడ్డి ని శివ్వంపేట మండల పార్టీ ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ బ్లక్ వైస్ ప్రసడెంట్ బాసంపాలి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యషుడు మంతురి రమేష్ చెంది మాజీ సర్పంచ్ నారాయణ మాజీ ఎంపీటీసీ జంగం వెంకటేష్ కామలయ్యగారి సత్యనారాయణ కామలయ్యగారి వెంకటేష్ ముద్దగాల్ నర్సిములు గ్రామ అధ్యక్షులు హన్మంత్ రెడ్డి గేమసింగ్ నాయక్ గన్య నాయక్ బద్దు నాయక్ అజీజ్ .కొత్తపేట సారా శివ రామ గౌడ్ఉపసర్పంచ్ లచ్చలు చింతకుంట శ్రీశైలం ముదిరాజ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పరస్పర అంగీకారంతో శారీరక సంబంధం నేరం కాదు : సుప్రీంకోర్టు



**ఢిల్లీ నవంబర్ 28(ప్రజాక్షేత్రం):**

ప్రేమ సంబంధాలలో (ప్రియుడు, ప్రియురాలు) పరస్పర అంగీకారంతో ఏర్పడిన శారీరక సంబంధాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ముంబైలోని ఖర్ఘర్ పోలీస్‌స్టేషన్‌లో మహేశ్ దాము ఖరేపై వనితా ఎస్ జాదవ్ దాఖలు చేసిన ఏడేళ్ల ఎఫ్ఐఆర్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు పైవ్యాఖ్యలు చేసింది. ఈపిటిషన్‌ను జస్టిస్ బీవీనాగరత్న, జస్టిస్ ఎన్ కోటిశ్వర్‌సింగ్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం తోసిపుచ్చింది. ఇద్దరి అంగీకారంతో చాలా కాలం పాటు లైంగిక సంబంధం పెట్టుకొని.. వివాదాలు తలెత్తినప్పుడు దానిని అత్యాచారంగా పేర్కొనడం ఆందోళనకర ధోరణి అని వ్యాఖ్యనించింది. ఇలాంటి కేసులపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఏళ్ల తరబడి శారీరక సంబంధాలు కొనసాగించిన తర్వాత ఇలా కేసులు పెట్టుకోవడం సరైన పద్ధతి కాదని సూచనలు చేసింది.

## ఢిల్లీలో పెరిగిన చలి తీవ్రత

**న్యూఢిల్లీ, నవంబర్ 28ప్రజాక్షేత్రం:**

దేశరాజధాని ఢిల్లీలో చలి తీవ్రత పెరిగింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. గురువారం ఉదయం అత్యంత శీతలమైన పరిస్థితులు నెలకొన్నాయి. భారత వాతావరణ శాఖ ప్రకారం.. ఢిల్లీలో గురువారం ఉదయం ఉష్ణోగ్రతలు 10.1 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. సాధారణం కంటే 0.2 డిగ్రీలు తక్కువగా నమోదైంది. ఈ సీజన్‌లో ఇంత తక్కువ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఇదే తొలిసారి అని ఐఎండీ తెలిపింది. మరోవైపు ఇవాళ ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రతలు 26 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. వాయువ్య దిశ నుంచి వీస్తున్న గాలులే ఉష్ణోగ్రతలు తగ్గడానికి కారణమని ఐఎండీ తెలిపింది. శుక్రవారం నాటికి 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. ప్రస్తుతం ఢిల్లీ వాసులు చలి తీవ్రతకు గజగజ వణుకుతున్నారు.

## కోటపల్లి మేడి స్టార్ హాస్పిటల్ గొప్ప ప్రారంభం






**వికారాబాద్ జిల్లా ప్రతినిధి( ప్రజా క్షేత్రం):**

కోటపల్లి మండల కేంద్రంలో మెడిస్టార్ హస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. కోటిపల్లి ప్రజలకు అందుబాటులో ఉన్న ఈ మేడి స్టార్ హాస్పిటల్ అత్యవసర ఆపరేషన్లు జరుగుతా యని, కోటిపల్లి ప్రజలకు మీ దగ్గరలో ఉన్న ఈ హాస్పిటల్ వినియోగించుకోవాలని ఆయన అన్నారు. వికారాబాద్ డి ఎం హెచ్ ఓ వెంకట రవన్న హస్పిటల్ లోని పరికరాలను,సిబ్బందిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మెడి స్టార్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ స్వామి దాస్, డాక్టర్ శివ మోహన్ రెడ్డి డాక్టర్ వెంకటేశ్వర్ కోటపల్లి మాజీ జడ్పీటీసీ సంతోష రాజు, కోటిపల్లి మండల అధ్యక్షులు బంట్వారం కాంగ్రెస్ మండల అద్యక్షుడు వెంకటేషం ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, పాస్టర్ దేవదాసు వివిధ గ్రామాల పాస్టర్లు పాల్గొన్నారు.

## 1150 కిలోమీటర్ల శబరిమల పాదయాత్ర చేసిన శంకర్‌పల్లి అయ్యప్ప స్వాములకు సన్మానం

**శంకర్ పల్లి నవంబర్ 28 (ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన సాయి భాస్కర్ రెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో 1150 కిలోమీటర్ల శబరిమల పాదయాత్ర పూర్తి చేశారు. శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొని తిరిగి గురువారం పట్టణానికి స్వాములు వచ్చారు. ఈ సందర్భం గా స్వాములను మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్, బిజెపి యువనేత కార్తీక్ రెడ్డిలు కలిసి ఘనంగా శాలువాలతో సన్మానించారు. స్వాములు మాట్లాడుతూ ఐదు రాష్ట్రాలు, 175 గ్రామాల మీదుగా, ప్రతి రోజు 30 నుండి 40 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, శబరిమల చేరుకొని, స్వామిని దర్శించుకుని, తిరిగి స్వగృహానికి చేరుకున్నామని ప్రశాంత్, సాయి కిరణ్ రెడ్డి, విక్రాంత్ సింగ్, ప్రేమ్ గౌడ్, యశ్వంత్ రెడ్డి పేర్కొన్నారు.



## పట్టభద్రులైన ప్రతి ఒక్కరు డిసెంబర్ 9 లోపు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**ప్రజాక్షేత్రం:నందిపేట**

నందిపేట మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు కొరకు శ్రీ సాయి డిగ్రీ కళాశాల మరియు కృష్ణవేణి పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు 2021 విద్యార్థి సంవత్సరం లోపు పట్టభద్రులైన ప్రతి ఒక్కరిని ఓటు హక్కు నమోదు డిసెంబర్ 9 లోపు చేసుకోవాలని తెలంగాణ ఉద్యమకారులు ఉస్మానియా





విశ్వవిద్యాలయ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజారాం యాదవ్ తెలిపారు.దళిత తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల కోసం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు భావి సమాజ అభివృద్ధి అని నమ్మి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం శక్తివంచన లేకుండా కృషిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన విద్యార్థి ఉద్యమ నాయకులు రాజారామ్ యాదవ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించి చట్టసభలకు పంపాలని నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ మచ్చర్ల సాగర్ కోరారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల నాయకులు ఓయు విద్యార్థి నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు డిమాండ్స్ కొరకై ఆర్మూర్‌లో ధర్నా

- ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా




**నిజామాబాద్ నవంబర్:28(ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో 5 డిమాండ్స్ ఉచిత నాణ్యమైన విద్య, ఉచిత నాణ్యమైన వైద్యం, మరియు ఉపాధి, ఒక ఎకరం భూమి, 200 గజాల లలో నాలుగు గదుల ఇల్లు అమలు కొరకై ధర్నా చేయడం జరిగింది.ఈ ఐదు డిమాండ్లను ప్రజలకు కల్పించాలని ఆర్మూర్ పట్టణ కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తాలో గురువారం ధర్నా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి తహశీల్దార్ గజానంద్ వారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ మెమొరండం పై ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రతిస్పందన రాకపోతే రాబోయే రోజుల్లో డా.విశారధన్ మహరాజ్ ఆదేశాలు మేరకు ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడం జరుగుతుంది.ఈ ఐదు డిమాండ్స్ అమలు జరగకపోతే ప్రభుత్వం ముందు ముందు తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటుందని నియోజకవర్గ ఇంచార్జి ప్రేమ్ కుమార్ మహారాజ్ హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ సమాజ పార్టీ నాయకులు కాన్షిరం , మహేశ్ , కిషన్ , సాయిరాం , పరుష నితిన్ , మండల కన్వీనర్ జైచంద్ర , తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో ముదిరాజ్ సంఘం భవనాన్ని ప్రారంభించిన చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్



**శంకర్ పల్లి నవంబర్ 28 (ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి పట్టణ పరిధిలో గురువారం ముదిరాజ్ సంఘం భవనాన్ని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. నియోజకవర్గంలో అన్ని సంఘాల అభివృద్ధి కొరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భీమ్ భరత్ తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నారాయణ, మాజీ ఎంపిటిసిలు ఎజాస్, మైసయ్య, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, ఐలయ్య, మహేందర్, వెంకటరెడ్డి, పాండు, మల్లేష్, మండల, మున్సిపల్ ముదిరాజ్ సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు

**న్యూఢిల్లీ, నవంబర్ 28 ప్రజాక్షేత్రం:**

దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ప్రశాంత్ విహార్ ప్రాంతంలోని పీవీఆర్ మల్టీప్లెక్స్ సమీపంలో గల ఓ స్వీట్ షాప్‌లో గురు వారం ఈ ఘటన చోటు చేసుకుంది. పేలుడు ధాటికి చుట్టు పక్క ల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గురువారం ఉదయం 11:48 గంటల సమయంలో స్వీట్ షాప్ వద్ద పేలుడు సంభవించినట్లు అగ్నిమాపక సిబ్బంది కి సమాచారం అందింది. సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరు కున్నారు. ఈ మేరకు ఆ ప్రాంతం లో తనిఖీలు చేపట్టారు. ప్రమాద స్థలిలో తెల్లటి పొడి లాంటి పదార్థం దొరికినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.